హాకీ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న సింగరేణి డైరెక్టర్ శ్రీనివాస్

# నైపుణ్యాల పెంపునకు క్రీడలు దోహదం

- భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణరావు
- ఇంటర్ కంపెనీ హాకీ టోర్నమెంట్ ప్రారంభం
- పాల్గొన్న సింగరేణి డైరెక్టర్ ఎస్వీకే శ్రీనివాస్

భూపాలపల్లి రూరల్, జనవరి 18 : శారీరక సామర్థ్యంతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి క్రీడలు దోహదపడతాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కృష్ణ కాలనీ అంబేద్కర్ స్టేడియంలో సీఐఎల్ ఇంటర్ కంపెనీ హాకీ టోర్నమెంట్‌ను సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాస్ రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేతోపాటు సింగరేణి డైరెక్టర్ ఎస్వీకే శ్రీనివాస్ హాజరుకాగా, స్కౌట్స్ అండ్ గైడ్స్ కలర్ పార్టీ ద్వారా ఘన స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి ఒలింపిక్ పతాకావిష్కరణ చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి డైరెక్టర్ ఎస్వీకే శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడలలో గెలుపోటములు సహజమని, ప్రతి ఒక్కరూ క్రీడల్లో నైపుణ్యాన్ని ప్రదర్శించాలన్నారు.

కార్యక్రమంలో జీఎం (పర్సనల్) కే బసవయ్య, సీఎంవో ఏఐ సింగరేణి అధ్యక్షుడు జక్కం రమేశ్, ఎస్వోటు జీఎం బండి వెంకటయ్య, ఏరియా అధికారి ప్రతినిధి అజ్మీరా తుకారాం, ఏఐటీయూసీ జనరల్ సెక్రటరీ కొరిమి రాజ్‌కుమార్, సింగరేణి అధికారులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు సౌకర్యాలు కల్పించాలి

- మంత్రి దనసరి అనసూయ సీతక్క
- గుర్రంపేట మినీ మేడారం జాతర సందర్శన

భూపాలపల్లి రూరల్ : మొక్కులు చెల్లించుకుంటున్న మంత్రి సీతక్క

భూపాలపల్లి రూరల్, జనవరి 18 : గుర్రంపేట మినీ మేడారం జాతరకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం మండలంలోని గుర్రంపేట సమ్మక్క-సారలమ్మ జాతర ప్రాంతాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, కలెక్టర్ భవేశ్ మిశ్రాతో కలిసి సందర్శించి అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం సంబంధిత అధికారులతో జాతర ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా మంత్రి మాట్లాడుతూ మినీ మేడారం జాతరలో అత్యవసర సౌకర్యాలు కల్పించేందుకు రూ.15 లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అధిక సంఖ్యలో భక్తులకు వచ్చేలా రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆమె వెంట ములుగు ఎస్పీ శబరీష్, టీపీసీసీ సభ్యుడు ఎం రాంరెడ్డి, ఎస్టీ సెల్ ములుగు జిల్లా అధ్యక్షుడు బానోత్ రవిచందర్, కాంగ్రెస్ నాయకులు రవళిరెడ్డి, కల్యాణి, సూర్యనారాయణ, చాంద్ పాషా, బండి శ్రీనివాస్, భరత్, భాస్కర్, శ్యాంసుందర్, నరేందర్‌రెడ్డి, ఐలయ్య, రమేశ్, వేణుకుమార్, సుమన్, రాజు పాల్గొన్నారు.

### తిరుమలగిరి జాతర అభివృద్ధికి కృషి

రేగొండ : సమ్మక్క-సారలమ్మ మినీ మేడారం జాతర అభివృద్ధికి నిధులు కేటాయించి, భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండలంలోని తిరుమలగిరి శివారు పాండవులగుట్ట వద్ద జరిగే జాతర ప్రాంతాన్ని శుక్రవారం భూపాలపల్లి కలెక్టర్ భవేశ్‌మిశ్రాతో కలిసి ఆయన సందర్శించారు. అక్కడి సమస్యలపై స్థానికులు, అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సౌకర్యాల కల్పనకు రూ. 4.50 లక్షలు కేటాయించనున్నట్లు తెలిపారు. వారివెంట మండల ప్రత్యేకాధికారి సామెల్, ఎంపీడీవో సురేందర్, తహసీల్దార్ సత్యనారాయణస్వామి, ఏఈ సతీశ్‌బాబు, సర్పంచ్ కట్ల రాణి, ఎంపీటీసీ గంట గోపాల్, కాంగ్రెస్ నాయకులు గాజర్ల ఐతు, పున్నం రవి, విజేందర్, వెంకటస్వామి, శంకర్, శ్రీను, రమణారెడ్డి తదితరులున్నారు.

# ములుగు అభివృద్ధికి కృషి

- ఆర్టీసీ బస్టాండ్‌ను ఆధునీకరిస్తా
- మంత్రి సీతక్క

మంత్రి సీతక్కను సన్మానిస్తున్న కలెక్టర్, సర్పంచ్

ములుగురూరల్, జనవరి 18 : ములుగు అభివృద్ధికి కృషిచేస్తానని మంత్రి సీతక్క అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ బండారి నిర్మలా హరినాథం ఆధ్వర్యంలో జీపీ పాలకవర్గం మంత్రిని సన్మానించింది. కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ శ్రీజ హాజరుకాగా మంత్రి మాట్లాడారు. అభివృద్ధిలో భాగంగా గ్రామ పెద్దల, కుల సంఘాల, అన్ని వర్గాల ప్రజల సలహాలు, సూచనలు అవసరమన్నారు. జిల్లా కేంద్రంలో మోడల్ మార్కెట్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. శిథిలావస్థలో ఉన్న బస్టాండ్‌ను మోడల్ బస్టాండ్‌గా తీర్చిదిద్దడమా, లేదా షాపింగ్ కాంప్లెక్స్ చేయడమా అనేదానిపై చర్చించనున్నట్లు చెప్పారు. పేదలకు ఇండ్లు ఇవ్వడంతో పాటు సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు చెల్లించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో ప్రసూనారాణి, డీపీవో వెంకయ్య, డీఎల్‌పీవో స్వరూపరాణి, ఉప సర్పంచ్ వంగ సుమలత పాల్గొన్నారు. అలాగే ములుగు మండలంలోని శ్రీనగర్‌లో బీటీ రోడ్డు పనులను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీనగర్ నుంచి ఏసునగర్ వరకు రూ.5కోట్లతో పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.

### మేడారం డైరెక్టర్ పదవి, కాంట్రాక్ట్ పనులు తమకే ఇవ్వాలి

తాడ్వాయి, జనవరి 18 : సారలమ్మ కొలవైన కన్నెపల్లి గ్రామానికి చెందిన వారికి సమ్మక్క, సారలమ్మల ట్రస్ట్‌బోర్డు డైరెక్టర్ పదవితో పాటు కాంట్రాక్ట్ పనులు ఇవ్వాలని గురువారం మంత్రి సీతక్కకు వినతి పత్రం సమర్పించారు. సారలమ్మను తమ గ్రామం నుంచే తీసుకొస్తారని, ఇప్పటి వరకు ట్రస్ట్‌బోర్డు డైరెక్టర్ పదవి ఇవ్వలేదన్నారు. జాతర అభివృద్ధి పనుల కాంట్రాక్టు మేడారం, ఊరట్టం, కన్నెపల్లి గ్రామాలకు చెందిన వారికే అప్పగించాలని, ట్రస్ట్ బోర్డు పదవులు కూడా స్థానికులకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. మంత్రిని కలిసిన వారిలో సారలమ్మ యూత్ అధ్యక్షుడు మనోజ్‌కుమార్, సీతక్క యువసేన జిల్లా అధ్యక్షుడు చెర్ప రవీందర్, గ్రామస్తులు శివకుమార్, శోభన్, మధు ఉన్నారు.

# అభివృద్ధి పనులు కొనసాగేలా చర్యలు

**గట్టమ్మతల్లి ఆలయాన్ని సందర్శించిన కలెక్టర్ భవేశ్ మిశ్రా**

దేవాలయం వద్ద రోడ్డు పైన ఉన్న చెట్టును పరిశీలిస్తున్న కలెక్టర్ భవేశ్ మిశ్రా

భూపాలపల్లి రూరల్, జనవరి 18 : గట్టమ్మతల్లి ఆలయ అభివృద్ధి పనులు కొనసాగేలా చర్యలు చేపడతానని భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. గురువారం మండల పరిధి కమలాపూర్ గ్రామంలోని సమ్మక్క-సారలమ్మ గద్దెలు, గట్టమ్మతల్లి ఆలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మినీ జాతర అభివృద్ధి పనుల తీర్మానాలను త్వరగా అందజేయాలన్నారు. రోడ్డుపై ఉన్న చెట్టును పరిశీలించి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రవీణ్, మండల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వికాస భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్

## అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి : కలెక్టర్

ములుగురూరల్, జనవరి18 : ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలు పాటించకుంటే బిల్లులు చెల్లించేది లేదని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం ఆమె ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో నిర్మిస్తున్న వికాస భవన నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. త్వరగా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ భవనంలో దివ్యాంగ విద్యార్థులకు వసతితో పాటు విద్య అందించనున్నట్లు తెలిపారు. ఇదే ఆవరణలో 10 గుంటల స్థలాన్ని పోలీస్ భరోసా కేంద్రానికి కేటాయించాలని ములుగు తహసీల్దార్‌ను ఆదేశించారు.

## బాలల భవిష్యత్‌కు ఆపరేషన్ స్మైల్ : ఎస్పీ కిరణ్ ఖరే

భూపాలపల్లి రూరల్, జనవరి 18: బాలలకు వెట్టి చాకిరీ నుంచి విముక్తి కలిగించి వారికి బంగారు భవిష్యత్‌ను అందించాలనే లక్ష్యంతో జిల్లాలో ఆపరేషన్ స్మైల్-10 నిర్వహిస్తున్నట్లు భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇండ్లు, ఇతర ప్రాంతాల్లో పని చేస్తున్న బాల కార్మికుల విముక్తి కోసం ఈ నెల 1న ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. చిన్నారులను పనిలో పెట్టుకున్న యాజమాన్యాల నుంచి రక్షించి వారి తల్లిదండ్రులకు అప్పగిస్తామని, చదువుపై ఆసక్తి ఉన్న పిల్లలను విద్యాసంస్థల్లో చేర్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటి వరకు 23 మందిని రక్షించామని, పనిలో ఉన్న 18 ఏళ్ల లోపు పిల్లల సమాచారాన్ని 1098, 100 నంబర్లకు అందించాలని ఎస్పీ కోరారు.

## సమస్యలు పరిష్కరించాలి

భూపాలపల్లి రూరల్, జనవరి 18 : సింగరేణి డైరెక్టర్ ఎస్వీకే శ్రీనివాస్‌ను గురువారం కేటీకే ఓపెన్ కాస్ట్-2 ప్రభావిత శాంతినగర్‌కాలనీ వాసులు కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్లాస్టింగ్‌లతో నివాస గృహాలు పగుళ్లు బారుతున్నాయని, దుమ్ము, ధూళితో శ్వాసకోశ వ్యాధులు వస్తున్నాయని తెలిపారు. ఇబ్బందులు రాకుండా చూస్తామని గతంలోనే కలెక్టర్ భవేశ్‌మిశ్రా, సింగరేణి అధికారులు హామీ ఇచ్చినప్పటికీ అమలుకు నోచుకోలేదన్నారు. ఇప్పటికైనా స్పందించి తమ సమస్యలను ఈ నెల 21లోగా పరిష్కరించాలని, లేనిపక్షంలో సీఎండీ పర్యటనను, ఓసీ-2 పనులను అడ్డుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో తిక్క ప్రవీణ్, రాజయ్య, సారయ్య, సాంబయ్య, కిష్టయ్య, శ్రీనివాస్, నారాయణ, సమ్మయ్య, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు

కాటారం, జనవరి 18 : మండలంలోని గంగారం మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బీ మధు తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో 100, 7 నుంచి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయడానికి ఆన్‌లైన్‌లో వచ్చే నెల 22 వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రవేశ పరీక్ష ఫీజు ఓసీలకు రూ.200, బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రూ.125 చెల్లించాలని, విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

గోవిందరావుపేటలో ఎన్టీఆర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు

గణపురం/గోవిందరావుపేట, జనవరి 18 : గణపురం, గోవిందరావుపేట మండల కేంద్రాల్లో గురువారం ఎన్టీఆర్ 28వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహం, చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా గోవిందరావుపేటలో 500 ఇండ్లు కట్టించిన ఘనత ఎన్టీఆర్‌దేనని మాజీ జడ్పీటీసీ సూరవరపు వెంకటరామయ్య అన్నారు. గణపురంలో టీడీపీ జిల్లా నాయకుడు ఆర్పీ గణేశ్, మాజీ ఎంపీపీ రామేశ్వర్ రావు, మాజీ జడ్పీటీసీ ముత్యాల రాజయ్య, నాగేశ్వర్ రావు, మహేశ్, రాజు, సమీర్, గోవిందరావుపేటలో రామకృష్ణ, మదనాచారి, శేఖర్, శోభన్, సత్యనారాయణ, వేణు, శివాజి, రమణ, ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సెంటర్ల పరిశీలన

మహాముత్తారం, జనవరి18 : అద్దె భవనాల్లో కొనసాగుతున్న మండలంలోని ములుగుపల్లి, రేగులగూడెం, మహాముత్తారం గ్రామాల్లోని అంగన్‌వాడీ సెంటర్లను ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్‌ప్రసాద్ గురువారం పరిశీలించారు. అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి సంబంధించిన భూమి విషయమై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట డీడబ్ల్యూవో నాగేశ్వర్‌రావు, సర్పంచ్ దూలం మల్లయ్యగౌడ్, సీడీపీవో రాధిక, సూపర్‌వైజర్ మమత తదితరులున్నారు.

## మున్నూరుకాపు క్యాలెండర్ ఆవిష్కరణ

వెంకటాపురం (నూగూరు), జనవరి 18 : మండలకేంద్రంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో గురువారం సంఘం క్యాలెండర్‌ను భద్రాచలం నియోజకవర్గ ఇన్‌చార్జి దనపనేని వెంకటేశ్వర్లు పటేల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు జక్కుల శ్యామ్, జనరల్ సెక్రటరీ దాసరి నారాయణరావు, ఉపాధ్యక్షుడు రంగయ్య నాయుడు, నాయకులు నానాజి, చేరు రాంబాబు, కూసం సాంబశివరావు, శనగల నర్సింహరావు, జొన్నల నాగేశ్వరావు, గార్లపాటి రవి, జక్కుల సమ్మయ్య, బెజ్జని దేవుడు, క్రాంతి, పడాల రమేశ్, పూర్ణ, నర్సింగుల రాము పాల్గొన్నారు.

## గౌడ సంఘం..

గోవిందరావుపేట, జనవరి 18 : మండలంలోని పస్రా గ్రామ కాటమయ్య గుడి వద్ద గురువారం గౌడ సంఘం క్యాలెండర్‌ను ఏఎస్సై గాజుల సత్యనారాయణ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు పంజాల శ్రీనివాస్, సాంబయ్య, వచ్చువాయి సారయ్య, నర్సయ్య, వేణు, శ్రీను, షణ్ముక్, దొనికల మల్లికార్జున్, ఆంజనేయులు, ఎలేంద్ర, ఐలయ్య, ఐలుమల్లు పాల్గొన్నారు.

## లైంగికదాడి కేసులో ఒకరికి పదేళ్ల జైలు

ములుగు, జనవరి18 (నమస్తే తెలంగాణ) : లైంగికదాడి కేసులో ఓ వ్యక్తికి పదేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.18వేల జరిమానా విధిస్తూ ములుగు జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి పీవీపీ లలితా శివజ్యోతి గురువారం తీర్పు వెలువరించారు. కోర్టు లైజనింగ్ ఆఫీసర్ కమలాకర్ కథనం ప్రకారం.. వాజేడు మండలం చెరుకూరు గ్రామానికి చెందిన యాలం భూపతిరావు పెద్దగొల్లగూడెం గ్రామానికి చెందిన ఓ మహిళపై 2021లో లైంగిక దాడి చేయగా అప్పటి సీఐ శివప్రసాద్, ఎస్సై కొప్పుల తిరుపతిరావు అరెస్టు చేసి కేసు నమోదు చేశారన్నారు. గురువారం ములుగు కోర్టులో ఎస్సై వెంకటేశ్వర్‌రావు, కానిస్టేబుల్ నాగరాజు సాక్షులను ప్రవేశపెట్టగా అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సీహెచ్ సత్యనారాయణ కేసు వాదించాడని తెలిపారు. వాదనలు విన్న న్యాయమూర్తి ముద్దాయికి జైలు శిక్షతో పాటు జరిమానా విధించారన్నారు.

## కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

వెంకటాపూర్, జనవరి 18 : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ సెక్రటరీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అధికారి రఘువంశీ, అసిస్టెంట్ సెక్రటరీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అధికారి వీపీ బాల అన్నారు. గురువారం మండలంలోని అడవిరంగాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ మేకల మహేందర్ అధ్యక్షతన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి కిసాన్, సమ్మాన్‌నిధి, ఆయుష్మాన్ భారత్, అటల్ పెన్షన్ యోజన తదితర పథకాలు అందుబాటులోకి వచ్చాయన్నారు.డీఎంహెచ్‌వో అల్లెం అప్పయ్య, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పవన్‌కుమార్, డాక్టర్ సీహెచ్ శ్రీకాంత్, ఎల్‌డీఎం రాజ్‌కుమార్, శ్రీనివాస్, గ్యాస్ జిల్లా డీలర్లు రాజేందర్‌రెడ్డి, భిక్షపతి, ప్రవీణ్, బ్యాంకు మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే గండ్రపై కేసు నమోదు

భూపాలపల్లి రూరల్, జనవరి 18 : భూపాలపల్లి పట్టణంలోని పుల్లూరి రామయ్యపల్లి శివారు చెరువు శిఖం భూమిలో అక్రమ నిర్మాణం చేపట్టారని నాగవెల్లి రాజలింగమూర్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి సహా ఏడుగురిపై బుధవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై సంధ్యారాణి తెలిపారు. అక్రమ నిర్మాణం విషయమై రాజలింగమూర్తి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టును ఆశ్రయించారని, కోర్టు ఆదేశాలతో గండ్ర వెంకటరమణారెడ్డి, గండ్ర జ్యోతి, గండ్ర గౌతమ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణి, సెగ్గం సమ్మయ్య (సిద్దు), కొత్త హరిబాబు, గండ్ర హరీశ్‌రెడ్డిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# ట్రాఫిక్ జామ్ లేకుండా చర్యలు

- వాహనాల మళ్లింపునకు ఏర్పాట్లు
- ములుగు ఎస్పీ శబరీశ్

అధికారులతో మాట్లాడుతున్న ఎస్పీ శబరీశ్

ములుగు, జనవరి 18 (నమస్తే తెలంగాణ): మేడారం మహా జాతర సందర్భంగా రహదారులపై ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నామని ఎస్పీ డాక్టర్ పీ శబరీష్ తెలిపారు. గురువారం ఆయన గట్టమ్మ దేవాలయ పరిసరాలను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడారం వెళ్లే భక్తులు ముందుగా గట్టమ్మను దర్శించుకోవడానికి వస్తారని తెలిపారు. లక్షల సంఖ్యలో వచ్చే వాహనాల మళ్లింపు కోసం ప్రత్యేకంగా రూట్ మ్యాప్‌ను సిద్ధం చేశామన్నారు. వాహనాలు చెడిపోతే క్రేన్‌ల ద్వారా తొలగించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. డైవర్షన్ పాయింట్ వద్ద రేడియం స్టిక్కర్స్‌తో సూచిక బోర్డులు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. దేవాలయం చుట్టుపక్కల ట్రాఫిక్ అంతరాయం కలిగేలా దుకాణాలు ఉంటే వాటిని తొలగిస్తామన్నారు. ఎస్పీ వెంట ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, ఆర్టీసీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ రవీందర్, డీఎస్పీ రవీందర్, ఎస్సై వెంకటేశ్వర్ ఉన్నారు.

శివమణిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, నాయకులు

## రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక

చిట్యాల, జనవరి 18 : మండలంలోని నైన్‌పాక ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థి మామిడి శివమణి బాల్ బ్యాడ్మింటన్ అండర్-17 విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం ఊర్మిళ, పీఈటీ లింగయ్య తెలిపారు. ఈ నెల 10న వరంగల్ ఓసిటీలో జరిగిన ఎస్‌జీఎఫ్ఐ ఉమ్మడి జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శివమణిని గురువారం సర్పంచ్ తొట్ల లక్ష్మీఐలయ్య, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గూట్ల తిరుపతి, నక్క రవి, ఉడుత మోహన్, సతీశ్, శ్రీధర్ తదితరులు శాలువాతో సన్మానించి అభినందించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

TO-LET

★HNK బాలసముద్రం LIC డివిజన్ ఆఫీస్ ప్రక్కన 1st ఫ్లోర్ 2000 Sft. ఆఫీసెస్, కమర్షియల్, BIG Family కి కిరాయికి ఇవ్వబడును. సంప్ర: సెల్: 9908117447
NTW-323115

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319415

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

నిరసన తెలుపుతున్న గిరిజన సొసైటీ బృందం

## అధికారుల తీరుపై సొసైటీ సభ్యుల నిరసన

మంగపేట, జనవరి 18 : వాడగూడెం పంచాయతీ పరిధిలో గురువారం నిర్వహించాల్సిన పెసా గ్రామ సభను అధికారులు వాయిదా వేయడంతో గ్రామానికి చెందిన శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఇసుక క్వారీ సొసైటీ సభ్యులు గురువారం నిరసన తెలిపారు. సొసైటీ అధ్యక్షుడు చింత ముత్తయ్య, వాడగూడెం గ్రామ పెసా మొబిలైజర్ మడి శోభన్‌బాబు పీవో ఆదేశాల మేరకు పాలాయగూడెంలో పెసా గ్రామ సభకు ఏర్పాట్లు చేసిన అధికారులు కావాలనే వాయిదా వేసినట్లు తెలిపారు. గతంలో ఐటీడీఏ నుంచి ఆదేశాలు వచ్చినా గ్రామ సభ ఏర్పాటు చేయలేదన్నారు. అధికారులు స్పందించి ఇసుక క్వారీ నిర్వహణకు గిరిజన సొసైటీని గుర్తించేందుకు వెంటనే పెసా గ్రామ సభ ఏర్పాటు చేయాలని కోరారు.

## పెసా గ్రామ సభ రద్దు చేయాలి

తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న ఆదివాసీలు

వాజేడు, జనవరి 18 : మండలంలోని భీమవరంలో నిర్వహించాల్సిన పెసా గ్రామ సభను అధికారులు ఏకపక్షంగా భువనపల్లి గ్రామంలో నిర్వహించారని, తక్షణమే సభను రద్దు చేయాలని భీమవరం ఆదివాసీ గ్రామస్తులు గురువారం తహసీల్దార్ శ్రీరాముల శ్రీనివాస్, ఎంపీడీవో విజయకు వినతిపత్రం ఇచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించిన సభను రద్దుచేసి భీమవరంలో నిర్వహించాలని కోరినట్లు వారు తెలిపారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో బందం మోహన్‌రావు, లక్ష్మి, ధనమ్మ, నీలక్క, అరుణకుమారి, కుర్సం సుందర్‌రావు, యానక గున్నక్క ఉన్నారు.

## మెరుగైన విద్యను అందించాలి

వెంకటాపురం (నూగూరు), జనవరి 18: ఉపాధ్యాయులు విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని జిల్లా విద్యాశాఖ క్వాలిటీ కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నాయకులగూడెం, రంగరాజపురం, వెంకటాపురం, నూగూరు, ఒంటిమామిడి పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పదో తరగతి ప్రత్యేక తరగతుల నిర్వహణ, తొలిమెట్టు అమలు తీరును పరిశీలించారు. ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రావు, సుజాత, జయరాం, సంతోష్, గోపాలరావు, నర్సింహారావు పాల్గొన్నారు.

# ఐటీడీఏలకు రూ.వెయ్యి కోట్లు కేటాయించాలి

- సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్ అమలు చేయాలి
- తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు అరుణ్‌కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న అరుణ్‌కుమార్

ఏటూరునాగారం, జనవరి 18 : గిరిజనులను అభివృద్ధి చేసేందుకు ఐటీడీఏకు రూ.వెయ్యి కోట్లు కేటాయించాలని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు మైపతి అరుణ్‌కుమార్ కోరారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. నిధులు కేటాయించి ఐటీడీఏ పీవోల సమక్షంలోనే పరిపాలన కొనసాగించాలని, ఏజెన్సీ ప్రాంతంలో పనిచేసే అధికారులకు ఏజెన్సీ చట్టాలపై మూడు రోజుల పాటు శిక్షణ ఇవ్వాలని కోరారు. ఐటీడీఏ పరిధిలో పనిచేసే 29శాఖల జిల్లా, డివిజన్ అధికారులు అభివృద్ధికి పాటు పడాలని విన్నవించారు. ఆదివాసీల కోసం ఐటీడీఏలో సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్‌ను అమలు చేయాలన్నారు. ఐటీడీఏల ఏర్పాటు నుంచి ఈ విధానం ఉన్నా రాష్ట్ర ప్రభుత్వాలు జిల్లా కలెక్టర్లతో పరిపాలన నడిపిస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రూ.వెయ్యి కోట్ల నిధులు కేటాయించి అభివృద్ధికి పాటు పడాలని డిమాండ్ చేశారు. సమావేశంలో తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు కోరగట్ల లక్ష్మణ్‌రావు, నాయకులు కుంజ నారాయణ, ఎట్టి ప్రకాశ్, పోడెం శోభన్, ఇరుప ప్రభాకర్, మద్దెల రాజశేఖర్, దబ్బగట్ల జనార్దన్ పాల్గొన్నారు.

# వీవోఏల సమస్యలు పరిష్కరించాలి

మాట్లాడుతున్న ప్రసాద్

వెంకటాపురం(నూగూరు), జనవరి18 : సెర్ప్ పరిధిలో పనిచేస్తున్న వీవోఏల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి, వీవోఏల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు నరాటి ప్రసాద్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో 40 మంది వీవోఏలు ఏఐటీయూసీలో చేరగా వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. వీవోఏలు రూ.5 వేల అతితక్కువ వేతనంతో వెట్టి చాకిరి చేస్తున్నారని అన్నారు. కనీస వేతనం రూ.26 వేలు, ఇన్సూరెన్స్ రూ.10లక్షలు, హెల్త్‌కార్డులు, పీఎఫ్, ఐడీ కార్డులు, యూనిఫామ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు తోట మల్లికార్జున్, వేల్పుల మల్లికార్జున్, కట్ల రాజు, కృష్ణకుమారి, మీనా, సమ్మక్క, అనుమల సాయి, వీవోఏల సంఘ మండల అధ్యక్షులు బోడెబోయిన శ్రీలత, సంధ్య, భాగ్యలక్ష్మి, అరుణకుమారి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

కాటారం, జనవరి 18 : మండలంలోని బొప్పారంలో ఇటీవల మృతి చెందిన మంతెన చిన్న రాజయ్య, తాటిపల్లి గట్టుమల్లు కుటుంబాలను శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు గురువారం పరామర్శించారు. అనంతరం బైక్ పైనుంచి పడి భూపాలపల్లిలోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బొడిగె శ్రీకాంత్‌ను, అలాగే యామన్‌పల్లికి చెందిన రత్నం మల్లయ్యను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పంతకాని సమ్మయ్య, అంగజాల అశోక్, జాడి మహేశ్వరి, రవీందర్ రావు, నాయకులు చీమల సందీప్, కడారి విక్రమ్, నరేశ్ తదితరులున్నారు.